తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ | జనగాం | ములుగు నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం ఆసిఫాబాద్
మహబూబాబాద్
సోమవారం
12 జనవరి 2026
పేజీలు : 08

# వలస పక్షుల కిలకిలలు


- కొత్త శోభను సంతరించుకుంటున్న పక్షుల అందాలు
- వందకు పైగా వలస పక్షుల కనువిందు
- ఫిబ్రవరి మాసాంతం వరకు ఆదిలాబాద్ జిల్లాలోనే

**ఆదిలాబాద్ ప్రతినిది, (జనంసాక్షి): ఉమ్మడి అదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా ఇప్పుడు ఎటు చూసినా అందమైన రంగులు కలబోసుకుని ఎన్నో రకాల వలస పక్షుల కిల కిల రావాల సవ్వడుల ఆహ్లాద కోలాహలం కనువిందు చేస్తున్నది. వలస పక్షులపై జనంసాక్షి అందిస్తున్న ప్రత్యేక కథనం..**

శీతాకాలంలో ఉమ్మడి అదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా ఉన్న అడవుల్లో ప్రస్తుతం ఎక్కడ చూసినా పక్షుల కిల కిల రావాల సవ్వడులు వినిపిస్తూ ప్రకృతి ప్రేమికుల మనసును దోచుకుంటున్నాయి. అడవి దారి గుండా నడిచేటప్పుడు రా రమ్మని పక్షుల కూతలు ఎంతో ఆకట్టుకుంటున్నాయి. అందమైన రంగుల్లో ఎంతో ఆకర్షణీయంగా కనిపిస్తూ మనసును హతుకుంటున్నాయి.

వార్త మెయిన్ 3లో








# ప్రపంచానికే తలమానికంగా ‘మేడారం జాతర’

- గిరిజన సాంప్రదాయా ఆచారాలకు దిక్సూచిగా నిర్మాణాలు..
- వందల ఏలు నిలిచేలా రాతి కట్టడాలతో శాశ్వత నిర్మాణ పనులు

**ఎస్.ఎస్ తాడ్వాయి, జనవరి 11(జనంసాక్షి) :** ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన జాతరగా చెప్పుకునేటువంటి తెలంగాణ కుంభమేళ మన సమ్మక్క సారలమ్మల మేడారం జాతర. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సుమారు 251 కోట్ల రూపాయల నిధులతో ఎంతో ప్రతిష్టాత్మకంగా వందల ఏళ్లు శాశ్వతంగా నిలిచే విధంగా రాతి కట్టడాల నిర్మాణాలతో యావత్ ప్రపంచం తెలంగాణలోని మేడారం వైపు చూసే విధంగా ఆలయ పునరుద్ధరణ పనులను చేయడం జరుగుతుందని తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క అన్నారు.

వార్త మెయిన్ 3లో

# బెల్ట్ షాప్ యజమానుల సంక్షేమ సంఘం?

- బెల్ట్‌షాప్‌లకు ఎమ్మార్పీ ధరలకే మద్యం అమ్మాలని డిమాండ్
- బెల్ట్ షాపుల ద్వారా నెలకు 70లక్షల మేర అమ్మకాలు
- సంఘం ఏర్పాటు కోసం ముందుకు వచ్చిన ఓ స్వచ్ఛంద సంస్థ
- మద్యం షాపు ఓనర్ల ఆటలు ఇక సాగవు




**కాటారం, జనవరి 11 (జనంసాక్షి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలో బెల్ట్ షాపుల సంక్షేమ సంఘం ఏర్పాటుకు బెల్ట్ నిర్వహకులు రూపకల్పన చేస్తున్నారు. వీరందరిని ఏక తాటిపై తీసుక వచ్చేందుకు జిల్లా లోని ఓ స్వచ్ఛంద సంస్థ, ప్రతీక ప్రముఖులు ముందుకు వచ్చినట్లు వినికిడి. వైన్ షాప్ యజమానులు బెల్ట్ షాపులకు ఎమ్మార్పీ ధరకే ఇవ్వాలని ఉద్దేశంతో ఈ సంఘం ఏర్పాటుకు ప్రయత్నాలు జరుగుతున్నట్లు తెలుస్తున్నది. తెలంగాణలో మద్యాన్ని బెల్ట్ షాపులలో అమ్మడంతో ప్రభుత్వానికి రికార్డ్ స్థాయిలో ఆదాయం సమకూరుతుంది . రాష్ట్రానికి పన్నుల రూపేనా వచ్చే ఆదాయం కంటే ఎక్కువ మద్యం షాపుల ద్వారా ఖజానా నిండుతుంది.

వార్త మెయిన్ 7లో

# ఘనంగా జాతీయస్థాయి ఖోఖో పోటీలు ప్రారంభం

- క్రీడలు ప్రారంభించిన మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, వాకిటి శ్రీహరి

**హనుమకొండ ప్రతినిధి జనవరి 11 (జనం సాక్షి) :** తెలంగాణ రాష్ట్రంలో మొట్టమొదటి సారిగా జాతీయస్థాయి సీనియర్ మహిళలు, పురుషుల 58వ ఖోఖో పోటీలు ఉమ్మడి వరంగల్ లోని కాజీపేటలో ఆదివారం ఘనంగా ప్రారంభం అయ్యాయి. ఈ పోటీలను రాష్ట్ర మంత్రులు రాష్ట్ర సాగునీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి లు ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు.

వార్త మెయిన్ 7లో



# నూతన వీధి దీపాలతో వెలుగులు నింపుతాం

## చెన్నారావుపేట గ్రామ సర్పంచ్ కంది శ్వేత కృష్ణ చైతన్య రెడ్డి



**చెన్నారావుపేట, జనవరి 11 ( జనం సాక్షి ):** గత కొంతకాలంగా గ్రామ శివారు ప్రాంతాల్లోనూ కొన్ని అంతర్గత వీధుల్లోనూ వీధి దీపాలు లేక ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గుర్తించిన చెన్నారావుపేట గ్రామ సర్పంచ్ కంది శ్వేత కృష్ణ చైతన్య రెడ్డి తక్షణమే స్పందించారు. నిన్నటి సమీక్షలో ఇచ్చిన హామీ మేరకు ఆదివారం వీధి దీపాల ఏర్పాటు పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ కంది శ్వేత కృష్ణ చైతన్య రెడ్డి మాట్లాడుతూ...
చెన్నారావుపేట గ్రామ వ్యాప్తంగా సమస్య ఉన్న ప్రతి వీధిని పరిశీలించామని ఎక్కడైతే వీధి లైట్లు వెలగడం లేదో అక్కడ పాత వాటి స్థానంలో నూతన వీధి దీపాలను ఏర్పాటు చేయిస్తున్నట్లు తెలిపారు. సంక్రాంతి పండుగ నాటికి గ్రామంలోని ప్రతి వీధి వెలుగులతో నింపాలన్నదే తమ లక్ష్యం అని తెలిపారు. చీకటి అనే మాటే వినిపించకుండా పనులు పూర్తి చేస్తామన్నారు. గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు తాను అహర్నిశలు కృషి చేసు _న్నానని, ఈ క్రమంలో గ్రామస్తులందరూ తనకు అండగా ఉండాలని కోరారు. అభివృద్ధి పనుల్లో ప్రజల భాగస్వామ్యం ఉంటేనే ఫలితం మెరుగ్గా ఉంటుందని గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దొంతి శ్రీనివాస్, వార్డు సభ్యులు రజిత సతీష్, ఉప్పుల రాధిక రాజు, కోల విజయ్, అజ్మీర భారతి రాజు, కంకల అశ్విని రాజు, లక్కరాజు, ఎల్ల గౌడ్, గోడిశాల భవాని సురేందర్, మూడు రమేష్, ఈసంపల్లి ఐలయ్య, కొమ్ముల పూలమ్మ బాబు, మాజీ సర్పంచ్ కుండె మల్లయ్య, జున్నుతుల మహేందర్ రెడ్డి, ధోని మణెమ్మ, మాజీ జెడ్పి కోఆప్షన్ మెంబర్ మహమ్మద్ రఫీ, ములుక సాంబయ్య, కందకట్ల సాంబయ్య, ఉప్పునూతుల రాజు, గ్రామపంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సిసిఆర్బిని తనిఖీ చేసిన పోలీస్ కమిషనర్



**వరంగల్ బ్యూరో, జనవరి 11 (జనం సాక్షి)** వరంగల్ పోలీస్ కమి షనరేట్ కార్యాలయంలోని సిసిఆర్బీ కార్యాలయాన్ని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ శని వారం సాయంత్రం తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా పోలీస్ కమిషనర్ సెక్షన్ల వారిగా పోలీస్ సిబ్బంది నిర్వహిస్తున్న విధుల వివరాలతో పాటు, వారు నిర్వహిస్తున్న రికార్డులు, అందులో నమోదు చేసిన వివరాలను సంబంధిత సంబంధిత సెక్షన్ సిబ్బంది అడిగి తెలుసుకున్నారు. ఈ తనిఖీల్లో పోలీస్ కమిషనర్, రౌడీ షీట్లు, జైల్ రిలీజ్, ఎస్సీ, ఎస్.టి, మిస్సింగ్, యం. సి.ఆర్ , విచారణలు, చోరీ కేసులు, రోడ్డు ప్రమాదాలు, నేరాలు,మహిళలపై నేరాలకు సంబం ధించి రికార్ధుల నిర్వహణపై పోలీస్ కమిషనర్ పరిశీలించారు. ఈ తనిఖీల్లో అదనపు డీసీపీ రవి, ఏసీపీలు డేవిడ్ రాజు, జనార్ధన్ రెడ్డి, ఇన్స్ స్పెక్టర్లు శ్రీనివాస్, సంజీవ్, మల్లయ్య, ప్రవీణ్ కుమార్, శ్రీనివాస్ రావు తో సిసి ఆర్బీ విభాగం ఎస్.ఐలు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# రూ.97 వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ




**చెన్నారావుపేట, జనవరి 11 ( జనం సాక్షి):** బాధిత కుటుంబానికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును ఖాదర్ పేట గ్రామ సర్పంచ్ గూడ సంధ్య మహేందర్ పంపిణీ చేశారు. మండలంలోని ఖాదర్ పేట గ్రామానికి చెందిన కూస వెంకట్ రెడ్డికి నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారంతో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు రూ. 97 వేలు మంజూరయ్యాయి. ఆ చెక్కును బాధిత కుటుంబానికి ఆదివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ చాపల మధు, గ్రామ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ పెంతల రాజు, ఉపాధ్యక్షుడు కూసా సాయిబాబు పెండ్లి రాజేందర్, వార్డు సభ్యులు వద్దే లత రమేష్, కూస కోమల సంపత్, పెల్లి ఐలయ్య, అరిగల రాజేష్, సుకన్య, సూరయ్య, లక్కర్సు రఘు, రవి, కూస కుమారస్వామి, రఘు, రాజు, అశోక్, కుమార స్వామి, కరుణాకర్, వెంకటేష్, రవి, చంద్రు, సంపత్, రవి, రాజు, తదితరులు పాల్గొన్నారు.

# ధనుర్మాస వైభవం - సారే మహోత్సవం

### శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో శ్రీరంగనాథ?గోదాదేవి నిత్య పూజలు



**ఆత్మకూరు, జనవరి 11(జనం సాక్షి):** ధనుర్మాసాన్ని పురస్కరించుకొని ఆత్మకూరు మండల కేంద్రంలోని ప్రసిద్ధ శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో సర్పంచి పర్వతగిరి మహేశ్వరి– రాజు భక్తిశ్రద్ధలతో గ్రామ ప్రజలు ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు సుఖశాంతులతో జీవించాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ ఆరుట్ల మాధవమూర్తి ఆచార్యుల నేతృత్వంలో శ్రీరంగనాథ స్వామి, గోదాదేవికి ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం నిత్య పూజలు వైభవంగా నిర్వహిస్తున్నారు. ధనుర్మాస విశిష్టతను చాటుతూ ఆలయంలో ప్రతిరోజూ గోదాదేవి పాశురాల పఠనం, విష్ణు సహస్రనామ పారాయణం, ప్రత్యేక అర్చనలు, నైవేద్య కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి. ఈ పూజలతో ఆలయ ప్రాంగణం మొత్తం ఆధ్యాత్మిక శోభతో నిండిపోగా, గోవింద నామస్మరణతో మారుమోగుతోంది. ధనుర్మాస ఉత్సవాలలో భాగంగా ఆదివారం ఉదయం కుడారై , సారే సమర్పణ మహోత్సవంను శ్రీరంగనాథ స్వామి, గోదాదేవికి భక్తులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా భక్తులు సంప్రదాయ పద్ధతిలో గోదాదేవికి సారే సమర్పించి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలను భక్తులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో శ్రీ వెంకటేశ్వర స్వామి మాలా దీక్షదారులు, మహిళా భక్తులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ ఉత్సవాలలో మాజీ సర్పంచులు పర్వతగిరి రాజు, పలకల మంజుల, భజన మండలి అధ్యక్ష కార్యదర్శులు పరికరాల వాసు మునుకుంట్ల సతీష్, టింగల్ కార్ సత్యనారాయణ రేవూరి జయపాల్ రెడ్డి, పాపని రవీందర్, నాగ బండి శివప్రసాద్, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# చర్చిలో ముగ్గుల పోటీ



**బెల్లంపల్లి, జనవరి 11, (జనంసాక్షి)** ప్రస్తుత సమాజంలో మేము హిందూ, మేము ముస్లిం, మేము క్రిస్టియన్స్ అని మా మతమే గొప్ప అంటే మా మతమే గొప్ప అంటూ సోషల్ మీడియాలో కానీ, ఇతర వేదికలపై నిత్యం గొడవలు జరుగుతూనే ఉన్నాయి. ఇలాంటి వాటికి ఫుల్ స్టాప్ పెట్టాల్సిన తరుణం ఆసన్నమైంది. దీనికి ముందగుడుగా ఒక చర్చి ఫాదర్ చర్చిలో ముగ్గుల పోటీ నిర్వహించి అందరికి ఆదర్శంగా నిలిచాడు. బెల్లంపల్లి నియోజ కవర్గం నెన్నెల మండల కేంద్రంలోని సెయింట్ మదర్ థెరిస్సా క్యాతలిక్ చర్చిలో ఆదివారం ముగ్గుల పోటీ నిర్వహించి అందరిని ఆశ్చర్యపరిచారు. తన మన అనే బేధం లేదని, స్వీయ ఆరాధన, సర్వ ఆదరణ అనే సూక్తితో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించినట్లు చర్చి ఫాదర్ ప్రభాకర్ తెలిపారు. హిందూ, ముస్లిం, క్రిస్టియన్ అని కాకుండా మనమంతా భారతీయులం అని, మనదేశ సంస్కృతి సంప్రదాయాలను ప్రోత్సహించడం మన బాధ్యత అన్నారు. మహిళలు రంగురంగుల రంగవల్లులతో చర్చి ప్రాంగణం అంతా చూడ ముచ్చట గొలిపింది. కాగా చర్చిలో ముగ్గుల పోటీ నిర్వహించిన ఫాదర్ ప్రభాకర్ ను నెన్నెల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గట్టు మల్లేష్ అభినందించారు. ఇలాం టి కార్యక్రమాలు మరిన్ని నిర్వహించాలని ఆయన కోరారు.

# వివేకానంద హై స్కూల్ ఘనంగా యువజన దినోత్సవ వేడుకలు

**సారంగాపూర్, జనవరి11(జనం సాక్షి)** మండల కేంద్రంలోని వివేకానంద హై స్కూల్లో స్వామి వివేకానంద జయంతి సందర్భంగా యువజన దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులకు స్వామి వివేకానంద గురించి యువజన దినోత్సవనీ గురించి అవగాహన కల్పించారు. విద్యార్థులు స్వామి వివేకానం ద వేషధారణలో అలరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ సముద్రాల గీత , ప్రిన్సిపాల్ విమల మరియు విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# చైనా మాంజాపై ఉక్కుపాదం

## నిర్మల్ జిల్లాలో ఆకస్మిక తనిఖీలు



**నిర్మల్ బ్యూరో, జనవరి11 (,జనంసాక్షి)** నిర్మల్ జిల్లా వ్యాప్తంగా నిషేధిత చైనా మాంజా విక్రయాలపై జిల్లా పోలీసులు ఆకస్మిక తనిఖీలు నిర్వహిం చారు. జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఆదేశాల మేరకు దుకాణాలు, స్టేషనరీ షాపు లు తదితర విక్రయ కేంద్రాల్లో ఆదివారం తనిఖీలు చేపట్టారు. చైనా మాంజా ప్రజల ప్రాణాలకు తీవ్ర ప్రమాదకరమని, గతంలో పక్షులు, వాహనదారులు ప్రమాదాలకు గురైన ఘటనలు ఉన్నా యని ఎస్పీ తెలిపారు. ప్రభుత్వం చైనా మాంజా విక్రయం, నిల్వ, వినియోగాన్ని పూర్తిగా నిషేధించిందని స్పష్టం చేస్తూ, నిషేధాన్ని ఉల్లంఘిస్తే కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు .ప్రజలు చైనా మాంజా కొనుగోలు చేయకుండా జాగ్రత్తలు పాటించాలని, అక్రమ విక్రయాలపై సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు లేదా డయల్ 100/112కు తెలియజేయాలని కోరారు.

# ప్రతి కార్యకర్త కుటుంబానికి అండగా ఉంటా లక్ష్మణ్ రావు

### బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మి నరసింహరావు

**జనవరి11 (,జనంసాక్షి)** బిఆర్ఎస్ పార్టీ కోసం నిరంతరం శ్రమిస్తున్న ప్రతి కార్యకర్త కుటుంబానికి పార్టీ పరంగా ఎల్లప్పుడూ అండగా ఉంటానని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మి నరసింహరావు (లక్ష్మణ్ రావు) అన్నారు. ఆదివారం మండలంలోని తిమ్మంపేట గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు పూసల నరసింహారావు తండ్రి లక్ష్మయ్య ఇటీవల మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించి లక్ష్మయ్య చిత్రపటానికి నివాళులు అర్పించారు. అనంతరం ఆ కుటుం బానికి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు తాటి కృష్ణ, తుమ్మ మల్లారెడ్డి, కాకులమర్రి ప్రదీప్ రావు, ఎండి వలీ బాబా, తాడూరి రఘు, చిట్టిమల్ల సమ్మయ్య, పూజరి శ్రీనివాస్, యలవర్తి శ్రీనివాసరావు, తిమ్మంపేట గ్రామకమిటీ అధ్యక్షుడు యగ్గడి అర్జున్, నరసింహారావు, పూసల బాబు, పూసల ప్రభాకర్ పూసల సమ్మయ్య, కమిటీ అధ్యక్షుడు బూరుగుల వెంకటమల్లు తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇండ్లలో జెసిబి సహాయంతో పిచ్చి మొక్కల తొలగింపు



**కడెం: జనవరి 11(జనం సాక్షి)** కడెం మండలంలోని మాసాయిపేట్ గ్రామంలో ఆదివారంరోజున సర్పంచ్ దుర్గం లహరిక రాజేష్, ఉపసర్పంచ్ ఎట్టం రాజవ్వ ఎర్రన్న, వీడిసి చైర్మన్ రత్నాల రాజేశ్వర్, గ్రామస్తుల ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇండ్లను పునర్ ప్రారంభించడానికి జెసిబి సహాయంతో పిచ్చి మొక్కల్ని తొలగించారు. ఈ సందర్భంగా సర్పంచ్ లహరిక రాజేష్, వి డి సి చైర్మన్ రాజేశ్వర్ మాట్లాడుతూ... గ్రామ అభివృద్ధి సంక్షేమమే మా లక్ష్యమని, గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో సస్యశ్యామలంగా తీర్చిదిద్ది ముందుకు నడిపించడమే మా ధ్యేయమని అన్నారు. అయితే గతంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి గారి హయాంలో గ్రామంలో ఉన్న నిరుపేద ప్రజలకు దాదాపు 25 ఇందిరమ్మ ఇండ్లను సాంక్షన్ చేసి ఇవ్వడం జరిగిందని అన్నారు. అయితే అందులో కొంతమంది ఇల్లు పూర్తి చేసుకుని గృహప్రవేశం కూడా చేశారని, మరి కొంతమంది ఆర్థిక తదితర పరిస్థితుల ఇబ్బందుల వల్ల అలాగే విడిచిపెట్టారని, అందులో పూర్తి చేసుకున్నవారు పదిమంది కావడంతో గ్రామానికి ఆ ఇండ్లు కొద్ది దూరం ఉండడం వల్ల వారికి విద్యుత్, సదుపాయం మరియు నీళ్లు, త్రాగునీరు లేకపోవడంతో వాటిని అలాగే విడిచిపెట్టి, అప్పటినుండి గ్రామంలోని ఉంటున్నారని అన్నారు. అయితే నూతనంగా గెలిచి సర్పంచ్ గా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా సర్పంచ్ మరియు పాలకవర్గం విడిసి సభ్యుల ఆధ్వర్యంలో శనివారం రోజున జెసిబి సహాయంతో పిచ్చి మొక్కలను తొలగించి ఇండ్లను పున ప్రారంభించడానికి సిద్ధం చేస్తున్నామని అన్నారు. మరియు కొద్ది రోజుల్లోనే ఆ ఇండ్లను పూర్తి చేసి పూర్తిస్థాయిలో తగు అన్ని వసతులు కల్పించి పున ప్రారంభించి ప్రజలకు అందజేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లహరిక రాజేష్ తో పాటు ఉప సర్పంచ్ ఎట్టెం రాజవ్వ ఎర్రన్న, విడిసి చైర్మన్ రత్నాల రాజేష్, మాజీ విడిసి చైర్మన్ ఎస్కె హైమద్, మాజీ సర్పంచ్ నేరెళ్ల రవి, కే రాజేశ్వర్, శేఖర్ పటేల్, సిహెచ్ గంగన్న, పోష గౌడ్, నరేందర్, పెద్ద నరసయ్య, బుచ్చన్న, సురేష్, రాజన్న, రాజు, లక్ష్మణ్, ఉషన్న, గ్రామ పాలకవర్గ సభ్యులు, విడిసి సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# గుర్తింపు సంఘం వైఫల్యంతోనే నిలిచిన మెడికల్ బోర్డు

## హెచ్ఎంఎస్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ పతెం రాజబాబు



**బెల్లంపల్లి, జనవరి 11, (జనంసాక్షి)**సింగరేణిలో గుర్తింపు సంఘం ఏఐటీయూసీ వైఫల్యంతోనే మెడికల్ బోర్డు నిలిచిపోయిందని హెచ్ఎంఎస్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ పతెం రాజబాబు ఆరోపించారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సింగరేణిలో గత 7,8 నెలలుగా సింగరేణి యాజమాన్యం మెడికల్ బోర్డులో కార్మికుల పట్ల వ్యవహరిస్తున్న శైలి సరిగా లేదని అన్నారు. సంస్థ వెంటనే మెడికల్ బోర్డు నిర్వహించే విధంగా కార్మిక వర్గాన్ని మేలుకొలుపాలని అన్నారు. గతంలో హెచ్ఎంఎస్ యూనియన్ గెలిచినప్పుడు 80% సింగరేణి కార్మికులు కారుణ్య నియామకాలు చేశామన్నారు. రెండు సంవత్సరాల కాలంలో ఆరు మెడికల్ బోర్డులు మాత్రమే నిర్వహించిందన్నారు. ఒక మెడికల్ బోర్డులో రిఫరల్ ఫర్ హైయర్ సెంటర్ అని కార్మికులకు నిర్వహించి ఎనిమిది నెలలు పైబడి అన్ఫిట్లో ఉంచి కార్మికులను 55 మందిలో ఐదుగురు మాత్రమే అన్ఫిట్ చేశారన్నారు. గుండె జబ్బులు, పెరాల్సిస్, మూత్రపిండ వ్యాధులు లాంటి దీర్ఘకాల వ్యాధులతో 15 నెలల పైబడి అన్ఫిట్లో ఉన్న కార్మికులను నవంబర్ నెలలో 130 మందిని బోర్డుకు పిలిచి 22 మందిని మాత్రమే అన్ఫిట్ చేయడం దుర్మార్గం అన్నారు. తీవ్ర దీర్ఘకాలీక వ్యాధులతో నడవలేని స్థితిలో, కదలలేని స్థితిలో ఉన్న కార్మికులను ఫిట్ చేయడం, ఫిట్ ఫర్ సర్ఫేస్ అని ఇవ్వడం అన్యాయమన్నారు. కార్మికుడు పని చేయలేని స్థితిలో కదలలేని స్థితిలో ఉంటే ఆన్ పిట్ చేయకపోవడం అన్యాయం అని, దీనివల్ల కార్మిక కుటుంబాలకు తీవ్రమైన అన్యాయం జరుగుతుందన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో గుర్తింపు ఏఐటీయూసీ సంఘము కళ్ళు ఉన్నా గుడ్డివాళ్లగా చూస్తున్నారని, గుర్తింపు ప్రాతినిధ్య సంఘాలు బాధ్యతా రహితంగా వ్యవహరించడం వల్ల కార్మికులకు తీరని అన్యాయం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ వైస్ ప్రసిడెంట్ ఎండీ ఓజియర్, బ్రాంచ్ సెక్రెటరీ ఎం శివారెడ్డి,ఏరియా ఆర్గనేజర్ ఎస్కే ఇనూస్, ఎస్‌డపీసీ పిట్ సెక్రెటరీ కిష్టస్వామి, కార్యకర్తలు, కార్మికులు పాల్గొన్నారు.

# భక్తుల సేవలో ములుగు జిల్లా ఎస్పీ



**వరంగల్ బ్యూరో, జనవరి 11 (జనం సాక్షి)** మేడారం సమ్మక్క సారలమ్మ జాతర సమీపిస్తున్న తరుణంలో ఆదివారం వివిధ జిల్లాల నుంచి వేలాదిగా మేడారం తరలిరావడంతో రద్దీగా మారింది. సమ్మక్క సారలమ్మ గద్దెల వద్ద మొక్కులు చెల్లించుకునేందుకు సమ్మక్క సారలమ్మ గద్దల వద్ద పెద్ద ఎత్తున భక్తులు కనిపించారు. ఈ క్రమంలో భక్తులను కంట్రోల్ చేసేందుకు స్థానిక పోలీసులే కాకుండా ములుగు జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకెన్ ప్రత్యేక శ్రద్ధ తీసుకొని భక్తులను క్యూ పద్ధతిలో పంపించడంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. సామాన్య పోలీసు లాగా భక్తులతో మాట్లాడుతూ వారు ప్రశాంతంగా అమ్మవార్లను దర్శించుకునే విధంగా సహకరించారు. దీంతో భక్తులు కూడా పోలీసులకు సహకరించి ప్రశాంతంగా సమ్మక్క సారలమ్మ గద్దెలను దర్శించుకుని తమ మొక్కులు చెల్లించుకోవడం కనిపించింది.

# మినీ స్టేడియంలో ప్రెస్-పోలీస్ ఫ్రెండ్లీ మ్యాచ్

**కౌటాల డిసెంబర్ 11జనం సాక్షి** డ్యూటీలో నిత్యం బిజీ గా ఉండే పోలీసులు, మీడియా ప్రతి నిధుల మధ్య కౌటాల మినీ స్టేడియం లో ఆదివారం ఆసక్తికర క్రికెట్ మ్యాచ్ జరిగింది. ఉదయం 8గంటలకు ప్రారంభ మయిన మ్యాచ్ టాస్ గెలిచి ముందుగా బ్యాటింగ్ ఎంచుకున్న మీడియా టీం 10ఓవర్లకు 67పరుగులు చేశారు. అనంతరం బ్యాటింగ్ కు దిగిన పోలీస్ టీం రెండు ఓవర్లు మిగిలి ఉండగానే మ్యాచ్ లో విజయం సాధించారు. ఈ సందర్భంగా కౌటాల ఎస్సై డీ చంద్ర శేఖర్ మాటాడుతూ పోలీసులు, పాత్రికేయుల మధ్య స్నేహపూర్వక క్రికెట్ నిర్వహించుకోవడం సంతోష కరమని అన్నారు. మీడియా ప్రతినిధుల మధ్య స్నేహ బంధం,ఇది కేవలం క్రీడా పోటీ మాత్రమే కాదని, రెండు శాఖల మధ్య ఉన్న విశ్వాసం, సమన్వయాన్ని పెంపొం దించే చక్కని వేదికగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ మ్యాచ్ లో పత్రిక మీడియా మిత్రులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# నూతన గ్రామ అభివృద్ధి కమిటీ ఏకగ్రీవం



**కడెం: జనవరి 11 (జనం సాక్షి)**కడెం మండలంలోని దిల్దర్ నగర్ గ్రామ నూతన అభివృద్ధి కమిటీని గ్రామ సర్పంచ్ స్టీఫెన్, గ్రామస్తుల ఆధ్వర్యంలో ఆదివారం రోజున ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామంలో పలు గ్రామ అభివృద్ధి కార్యక్రమాలు చేయడం కోసం పార్టీలకు, మతాలకు అతీతంగా పనిచేయడానికి ఈ కమిటీని ఎన్నుకున్నారు. దిల్దార్ నగర్ గ్రామ విడిసి నూతన గౌరవ అధ్యక్షులుగా కొండాడి జగ్గారావు, గ్రామ వీడీసీ అధ్యక్షులుగా మాదాడి సత్యనారాయణ రావు, ఉపాధ్యక్షునిగా ధ్యాగల ప్రవీణ్ కుమార్, కోశాధికారిగా వేములవాడ రవి, శనిగారపు కనకయ్య, జాయింట్ సెక్రెటరీ గా బోనగిరి దేవేందర్,జక్కుల కొమురెల్లి యాదవ్, సుంకే శ్రీనివాస్,పులి లక్ష్మీనారాయణ గౌడ్,లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ స్టీఫెన్ మరియు గ్రామస్తులు పలువురు మాట్లాడుతూ... గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడానికి ప్రతి ఒక్కరం కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు నాయకులు రాహుల్ గాంధీ ఫాలోవర్స్ ఫ్రంట్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు శనిగారపు కమలాకర్ నాయకులు కొండాడి భూమా రావు, కుందూరి నరేష్ ,బుర్ర రాజా రమేష్ ,గౌడు పులి రాజేష్ గౌడ్ కమ్మరి వెంకటేష్ మందపల్లి రమేష్ అంతర్పుల నవీన్ బైటపల్లి నరసయ్య ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

# ఈ మట్టి నిధి కాదురా ప్రోమోసాంగ్ రిలీజ్ చేసిన ఖానాపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ అజయ్



**ఖానాపూర్ రూరల్ 11 జనవరి (జనం సాక్షి ):** ఖానాపూర్ పట్టణానికి చెందిన కొత్తపేట్ పల్లెటూరు గ్రామానికి చెందిన యువకులు అమరగొని శ్రీనివాస్ యూటూబ్ ఛానల్ ద్వారా ఈ మట్టి నిధి కాదురా అనే పాట ప్రోమో సాంగ్ ను ఆదివారం ఖానాపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ అజయ్ రిలీజ్ చేశారు. ఈ సందర్భంగా సి ఐ అజయ్ మాట్లాడుతూ నేటి కాలంలో జరుగుతున్నటువంటి సంఘటనలు దృష్టిలో పెట్టుకొని తండ్రి ఎమోషనల్ ఏవిధంగా ఉంటుంది పిల్లలు తండ్రి ఆస్తి ని తప్ప తండ్రి పడే కష్టాలు, బాధలు పట్టించు కోవడం లేదు అనే కథ ను పాట రూపంలో రూపొందించడం చాలా బాగుంది అన్నారు. ఈ సందర్భంగా ప్రొడ్యూసర్ అమరగొని శ్రీనివాస్ రూప ను అభినందించారు. ఈ కార్యక్రమంలో సింగర్ మల్లెపాగా రామకృష్ణ, రచన,దర్శకత్వం పెద్ది గణేష్,ఎడిటర్ వరుణ్ బట్టు,మెయిన్ లీడ్ రాజ్ కుమార్ బొమ్మేన లు పాల్గొన్నారు.

# అపనిందలు వేసి పైశాచికానందమా

## కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు ఉయ్యాల మల్లికా దేవి



**బెల్లంపల్లి, జనవరి 11, (జనంసాక్షి)**బెల్లంపల్లి కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కారుకూరి రాంచందర్ పై అపనిందలు వేసి పైశాచికానందం పొందుతూన్నారని కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు ఉయ్యాల మల్లికాదేవి అన్నారు. ఆదివారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ బీసీ సీనియర్ కాంగ్రెస్ నాయకుడు కారుకూరి రాంచందర్ రాజకీయంగా ఎదుగు తుందటంతో ఓర్వలేక అపనిందలు వేసి అబాసుపాలు చేస్తున్నారని ఆమె ఆరోపించారు. పేదల సమస్యలపై పోరాడే నాయకుడు అని, బీసీల్లో జిల్లా స్థాయి నుండే కాకుండా రాష్ట్ర స్థాయి నాయకునిగా గుర్తింపు పొందటంతో ఓర్వలేని పెత్తందార్లు ఆయనను అప్రదిష్ఠ చేసేందుకు పూనుకొని అపనిందలు వేసి రాజకీయంగా అణగదొక్కెందుకు చేస్తున్న ప్రయత్నంలో భాగమే అని అన్నారు. పేద, మధ్యతరగతి ప్రజల నుంచి చిట్టీల పేరిట కోట్లాది రూపాయలు దండుకున్న మహిళను నిలదీస్తే దానికి చిలువలు వలువలు చేసి, లేనిపోనివి కల్పించి అబాసుపాలు చేసే కార్యక్రమం పెట్టుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సంబంధం లేకున్నా ప్రభుత్వ భూముల కబ్జా అని చెప్పి రెచ్చగొట్టుతున్నారని ఆమె ఆరోపించారు. నిజానిజాలు ప్రజలకు తెలుసని ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని ఆమె అన్నారు. అబద్దాల కోటతో పైశాచికానందం పొందే వారు ఎక్కువ రోజులు మనగలేరని అన్నారు. ఆమె వెంట సీనియర్ కాంగ్రెస్ నాయకుడు ఉయ్యాల లింగయ్య ఉన్నారు.

# యువతకు క్రికెట్ కిట్ల పంపిణీ



**బెల్లంపల్లి, జనవరి 11, (జనంసాక్షి)**బెల్లంపల్లి ని యోజకవర్గం నెన్నెల మం డలం గంగారాం గ్రామ ంలో యువతకు మాజీ సర్పంచ్ కామెర సుధాశ్రీ నివాస్ క్రికెట్ కిట్లను పంపిణీ చేశారు. ఈసంద ర్భంగా ఆమె మాట్లాడుతూ సంక్రాతి సందర్భంగా పలు చోట్ల క్రికెట్ పోటీలు ఉండటం వల్ల యువతకు ప్రాక్టీస్ చేయ డానికి క్రికెట్ కిట్లు లేకపోవడంతో కిట్లను అందజేసి నట్లు ఆమె వివరించారు. అంతేకాకుండా యువత సెల్ ఫోన్లకు బానిసై నిత్యం సెల్ ఫోన్ లోనే గడుపుతున్నారని, దీనివల్ల వారు అనారోగ్యం బారిన పడుతున్నారని అన్నారు. యువత సెల్ ఫోన్లకు బానిస కాకుండా క్రీడల్లో పాల్గొని గ్రామానికి, మండలానికి, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. క్రీడల వల్ల శారీరక, మానసిక దృఢత్వం కలుగుతుందని అన్నారు. ఈకార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ దుర్కి నరేష్, వార్డు సభ్యులు రాస అశోక్, కాంగ్రెస్ నాయకులు దుగుట రాజన్న, సెగ్గం స్వామి, దుర్కి మహేష్, దుగుట మల్లేష్, దుర్కి రామన్న, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# సెల్ఫీలు దిగుతూ... సంబరపడుతూ

## మేడారం భక్తుల సందడే సందడి



**వరంగల్ బ్యూరో, జనవరి 11 (జనం సాక్షి)** ములుగు జిల్లా మేడారం సమ్మక్క సారలమ్మ జాతరకు వచ్చిన భక్తులు తమ సంబరాలను పంచుకుంటున్నారు. గతంలో ఎన్నడూ లేనివధంగా ఇక్కడ కోట్లాది రూపాయల తో వృద్ధి పనులు జరుగుతున్న నేపథ్యంలో ఇప్పటికే భక్తులను ప్రజలను ఆకర్షించే విధంగా ప్రభుత్వం ఎన్నో విధాల అభివృద్ధి పనులతో పాటు ఆకర్షించే ఆసక్తిని కలిగించే అనేక వినూత్న కార్యక్రమాలను చేపట్టిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో మేడారంలోని హరిత హోటల్ వై జంక్షన్ వద్ద ఏర్పాటుచేసిన వివిధ ఆదివాసి గిరిజన సాంప్రదాయానికి సంబంధించిన అనేక బొమ్మలతో పాటు అడవి జంతువుల బొమ్మలు పచ్చని అడవిని కనిపించే విధంగా పూల మొక్కలు షో మొక్కలు ఉండడం తో భక్తులను ప్రజలను విశేషంగా ఆకర్షిస్తుంది. ఈ క్రమంలో ప్రతిరోజు వేలాదిగా అమ్మవారిని దర్శించుకునేందుకు వచ్చిన భక్తులు ఈ ప్రాంతంలో సెల్ఫీలు దిగుతూ సంబరపడుతున్నారు. ఈసారి మేడారంలో ఇలాంటి ఆకర్షించే కార్యక్రమాలు చేపట్టడం చాలా సంతోషంగా ఉందని భక్తులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని అభినందిస్తున్నారు.

# నేషనల్ గేమ్స్ లో సత్తా చాటిన అక్కల్ చెడ యువకుడు

## అభినందించిన గ్రామస్తులు, కుటుంబ సభ్యులు



**చెన్నారావుపేట, జనవరి 11 ( జనం సాక్షి ):** నేషనల్ గేమ్స్ లో చెన్నారావుపేట మండలం అక్కల్ చెడ గ్రామ యువకుడు భూక్య ప్రకాష్ సత్తా చాటాడు.నర్సంపేట నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి ఆశీస్సులతో భూక్య ప్రకాష్ ఒరిస్సా రాష్ట్రంలోని కటక్ లో జరిగిన 33 వ జూనియర్ నేషనల్ ఫెన్సింగ్ ఛాంపియన్ షిప్ లో గోల్డ్ మెడల్ సాదించినట్లుగా యువకుని తల్లి దండ్రులు భూక్య స్వరూప-రవిలు ఆదివారం తెలిపారు.ఈ సందర్భంగా యువకుడు అండర్19 నేషనల్ ఛాంపియన్షిప్ సాధించడం పట్ల తల్లి దండ్రులు, తాత నానమ్మ, పెద్దనాన్నలు మాజీ మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్ -సరిత, గ్రామ సర్పంచ్ భూక్య బుజ్జి సురేష్, భూక్య శ్రీనివాస్-శ్రేదేవి, కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. మారుమూల ప్రాంతంలోని అక్కల్ చెడ గ్రామంలో మట్టిలో మాణిక్యమైన భూక్య ప్రకాష్ నేషనల్ గోల్డ్ మెడల్ సాధించడం గర్వంగా ఉందని గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు.యువకుడు ప్రకాష్ హైద్రాబాద్ లోని హకీం పేట స్పోర్ట్స్ పాఠశాలలో విద్యా బ్యాసం పూర్తి చేసి ప్రస్తుతం పూణేలో స్పోర్ట్స్ కళాశాలలో ఇంటర్మీడియట్ చదువుతున్నాడు.

# సదర్మట్ ఆయకట్టు విషయంలో రాజకీయం సరికాదు



**కడెం: జనవరి 11 (జనం సాక్షి)** సదర్మట్ ఆయకట్టు విషయం లో రాజకీయం సరికాదని కాంగ్రెస్ నాయకులు అన్నారు. శనివారం రోజున కడెం లో నిరసన చేపట్టటం సరికాదనిమండల కాంగ్రెస్ అధ్యక్షులు మల్లేష్ యాదవ్మార్కెట్ కమిటీ చైర్మన్ పడిగేల భూషణ్జిల్లా నాయకులు పొద్దుటూరి సతీష్ రెడ్డి అన్నారు.ఈ సందర్భంగా కడెం లో ఆదివారం రోజున విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ...గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేండ్లు అధికారంలో ఉన్నప్పుడు సదర్మాట్ మరియు కడెం ప్రాజెక్టు గురించి ఎందుకు మాట్లాడలేదని, ఇపుడు ఈ నిరసన తెలిపిన వారి లో ముందు వరుసలో ఉన్నవారు అందరు అప్పుడు బీఆర్ఎస్ లోనే ఉన్నారు కదా అని అన్నారు. అప్పుడు లేవని నోర్లు ఇపుడు ఎందుకు రాద్ధాంతం చేస్తున్నారని,గత ప్రభుత్వ పదేళ్ల లో వైఫల్యంలోసదర్మాట్ మరియు కడెం ని కనీసం పట్టించుకొకక నిర్లక్ష్యం తో వివక్ష తో చూసారని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే కడెం ప్రాజెక్టు కి ఎమ్మెల్యే బొజ్జు పటేల్ ప్రత్యేక చొరవ తో కడెం ప్రాజెక్ట్ కి పూర్తి స్థాయి లో పనులు అయినాయని అన్నారు. సదర్మాట్ అంశం పై కూడా ఎమ్మెల్యే బొజ్జు పటేల్ కృషి చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ అంటేనే రైతల పార్టీ అని మరోసారిగుర్తు చేశారు. వచ్చే ఎన్నికల్లో రాజకీయ లబ్ది కోసం కొందరు రైతులపై కపట ప్రేమ చూపుతున్నారని అది సరికాదని,కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంకల్పం కోసం రైతుల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని, “ప్రజలు అన్నీ గమనిస్తున్నారు. పదేళ్లు కాలక్షేపం చేసి, ఇప్పుడు పని జరుగుతుంటే అడ్డు పడే చిల్లర రాజకీయాలు చేసే వారికి భయపెడేది లెదని ప్రభుత్వం పై నాయకులపై తప్పుడు ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదని అన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు వాజిద్ ఖాన్ యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి ముడికే మల్లేష్ యాదవ్, చిట్యాల్ ఎలగడప సర్పంచ్ లు చీమల భీమేష్, నర్సింగ్ అశ్విని రమేష్ ,మాజీ వైస్ ఎంపీపీ కట్ట శ్యామ్ సుందర్, మైనారిటీ నాయకులు షేక్ రఫిక్ బబ్లు పడిగేల రాజు నరేష్, బ్రహ్మచారి షేక్ బాబా, తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్, హనుమకొండ కలపాలని ఉద్యమకారుల నిరసన దీక్ష

## నిరసన దీక్షకు ఎమ్మెల్యే, కుడా చైర్మన్ మద్దతు



**హనుమకొండ ప్రతినిధి జనవరి 11 (జనం సాక్షి)** :హనుమకొండ బాలసముద్రం ఏకశిల పార్క్ వద్ద వరంగల్ అభివృద్ధి లక్ష్యంగా నిర్వహించిన నిరసన దీక్ష కార్యక్రమానికి వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, కుడా చైర్మన్,డీసీసీ అద్యక్షుడు ఇనుగాల వెంకట్రామ్ రెడ్డి హాజరై సంపూర్ణ మద్దతు ప్రకటించారు. వరంగల్ నగరం వరంగల్ జిల్లా, హనుమకొండ జిల్లాగా విడిపోయిన తర్వాత పారిశ్రామికంగా, పరిపాలనాపరంగా అభివృద్ధి నిలిచిపోయిందని, ఈ విభజన వల్ల నగర భవిష్యత్తు దెబ్బతింటోందని నగరానికి చెందిన విద్యావంతులు, మేధావులు, పౌర సంఘాల ప్రతినిధులు ఆందోళన వ్యక్తం చేస్తూ ఈ నిరసన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని డిసిసి అధ్యక్షులు ఇనగాల మాట్లాడుతూ గత ప్రభుత్వం తీసుకున్న అనాలోచిత నిర్ణయాలే చరిత్రాత్మకమైన 1300 సంవత్సరాల చరిత్ర గల వరంగల్ నగరానికి అపార నష్టం తెచ్చాయని స్పష్టం చేశారు.

ఉమ్మడిగా ఉన్న జిల్లాను ప్రజల అవసరాలు, ప్రాంత భవిష్యత్తును పరిగణలోకి తీసుకోకుండా ఇష్టానుసారంగా విభజించడం వల్ల ఎలాంటి ప్రయోజనం లేదని అన్నారు. జిల్లాల విభజనపై తాను గతంలోనే అనేక వేదికలపై స్పష్టంగా తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశానని గుర్తు చేశారు. ఇప్పటికే జిల్లా నేతలందరూ ఈ అంశాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లగా, వారు కూడా సానుకూలంగా స్పందించారని తెలిపారు.వరంగల్ జైలును కూలగొట్టి వేల కోట్ల రూపాయలను స్వాహా చేశారని, సూపర్ స్పెషాలిటీ దవాఖాన నిర్మాణం మధ్యలోనే నిలిపిన విషయం గుర్తు చేస్తూ నూతన భవనం వరంగల్ జిల్లాలో ఉండగా పార్కింగ్ హనుమకొండ జిల్లాలో ఉండడం ఈ గందరగోళానికి స్పష్టమైన ఉదాహరణ అని తెలిపారు.

వరంగల్ భవిష్యత్తు కోసం ఈ పోరాటంలో రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీల నాయకులు, ప్రజాసంఘాలు, పౌరులు ముందుకు రావడం సంతోషిస్తున్నానని రాజకీయాలకు అతీతంగా నగర నిర్మాణం జరగాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ కారుల రాష్ట్ర వేదిక చైర్మన్ ప్రొఫెసర్ కూర పాటి వెంకటనారాయణ, ఫోరం ఫర్ వరంగల్ అధ్యక్షుడు పుల్లూరు సుధాకర్, మాజీ మేయర్ డాక్టర్ టి. రాజేశ్వరరావు,వివిధ పౌర సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు

# సంచార జాతుల హక్కుల కోసం అలుపెరగని పోరాట యోధుడు వడ్డే ఓబన్న

## జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి శ్రీనివాసరావు



**మహబూబాబాద్ ప్రతినిధి, జనవరి 11 (జనం సాక్షి):**సంచార జాతుల సంక్షేమం, హక్కుల సాధన కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు వడ్డే ఓబన్న అని జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి శ్రీనివాసరావు అన్నారు. వడ్డే ఓబన్న 219వ జయంతి సందర్భంగా ఆదివారం జిల్లా కలెక్టరేట్లో వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా వడ్డే ఓబన్న చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ, ఒడ్డే ఓబన్న ఉయ్యాలవాడ నరసింహారెడ్డికి ప్రధాన అనుచరుడిగా బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా పోరాటం చేశారని, ముఖ్యంగా సంచార జాతులకు న్యాయం చేయాలనే లక్ష్యంతో గెరిల్లా యుద్ధ పద్ధతిలో ఉద్యమాలు నడిపారని తెలిపారు. ఆయన పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శంగా నిలుస్తుందన్నారు.కార్యక్రమంలో జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి శ్రీనివాసరావు, జిల్లా పౌర సంబంధాల అధికారి (డీపీఆర్ఓ) పి. రాజేంద్ర ప్రసాద్, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్తో పాటు వడ్డెర కుల సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.ఈ వేడుకల్లో వడ్డెర కమ్యూనిటీ జిల్లా అధ్యక్షులు సంపంగి రామ చంద్రు, పట్టణ అధ్యక్షులు వలపు అశోక్, బోసు ఉపేందర్, మిర్యాల మల్లికార్జున్, సంపంగి రవి, బోస్ నరసింహతో పాటు కార్యాలయ సిబ్బంది ఏ.రవీందర్, జి.శ్రీనివాస్, కె.శ్రీకర్, వి.శివకుమార్, హాస్టల్ వార్డెన్లు, నాల్గవ తరగతి సిబ్బంది తదితరులు పాల్గొని జయంతి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఘనంగా ఒడ్డె ఓబన్న జయంతి వేడుకలు



**స్టేషన్ ఘన్పూర్, జనవరి11 ( జనం సాక్షి ) :**జనగామ జిల్లా కేంద్రంలోని జిల్లా కలె క్టర్ కార్యాల యంలో గల ఐడిఓసి భవనంలో ఒడ్డె ఓబన్న జయంతి వేడుకలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున అధికారికంగా ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి ఎన్ఎల్ నరసింహారావు అద్వ ర్యంలో ఒడ్డె ఓబన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలోముదిరాజ్ సంఘం రాష్ట్ర నాయకుడు, జనగామ జనరల్ ఆస్పత్రి ప్రొఫెసర్, మాజీ సైనికుడు డాక్టర్ కల్నల్ బిక్షపతి, ముదిరాజ్ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కట్ల సదానందం ముదిరాజ్,పండుగ హరీష్, వడ్డెర సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్శివరాత్రి దుర్గయ్య, వడ్డెర కుల సభ్యులు అల్లేపు రాములు, శివరాత్రికుమార్,శివరాత్రి రాజు, రవీం దర్, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అలనాటి మధుర స్మృతులకోసం మళ్లీ ఒక్కరోజు :పూర్వవిద్యార్థులు



**ఆత్మకూరు, జనవరి 11 (జనం సాక్షి):**అలనాటి మధుర స్మృతులకోసం మళ్లీ ఒక్కరోజు అని విజయవాడ ఆర్థిక సమత మండలి ప్రాజెక్ట్ డైరెక్టర్ చందా సత్యనారాయణ అన్నారు. ఆత్మ కూరు మండలం లోని పెంచకలపేట జెడ్పిహెచ్ఎస్ 1975-76 పదవ తరగతి పూర్వ విద్యార్థుల సమావేశం ఆదివారం స్థానిక పాఠశాలలో జరిగింది. ఈ సమావేశానికి వరంగల్ పిల్లల వైద్యనిపుణుడు డాక్టర్ కందకట్ల నరహరి అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథి సత్య నారాయణ మాట్లాడుతూ గ్రామాల మౌలిక సదుపాయాల కల్పనకు తమవంతు కృషి చేస్తానని అన్నారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలను పేద ప్రజలకు అందిచేలా ప్రజా ప్రతినిధులు, అధికారులు కృషి చేయాలని అన్నారు. గత 51 సంవత్సరల క్రితం చదివిన పాఠశాలలో కలుసుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు బత్తిని అశోక్ గౌడ్,రేవూరి నారాయణ రెడ్డి,నరిశెట్టి ప్రవీణ్ కుమార్,గజేందర్ రెడ్డ్,మాధవ రెడ్డి,ప్రకాశం,బి జె కమలాకర్,పి బీమురావు తదితరులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం

## టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్



**జనవరి 11 (జనం సాక్షి):**నిజామాబాద్ పట్టణంలో సీఎం సహాయ నిధి చెక్కు లను అర్హులైన లబ్ధిదారులకు టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ స్వయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ పాల్గొన్నారు. మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తోందని తెలిపారు. అనారోగ్యంతో బాధపడుతున్న పేద కుటుంబాలకు సీఎం సహాయ నిధి ఎంతో అండగా నిలుస్తోందని పేర్కొన్నారు. అవసరంలో ఉన్న ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సహాయం అందేలా కృషి చేస్తున్నామని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజల సమస్యలను ప్రాధాన్యతగా తీసుకుని పరిష్కరిస్తున్నామని తెలిపారు. ముఖ్యంగా వైద్య ఖర్చులతో ఇబ్బందిపడుతున్న కుటుంబాలకు సీఎం సహాయ నిధి ఎంతో ఊరట కలిగిస్తోందని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# అభివృద్ధి దశగా అడుగులేస్తున్న నూతన సర్పంచ్ పాలకవర్గం



**టేకుమట్ల జనవరి 11 జనంసాక్షి** టేకుమట్ల మండల ంలోని పెద్దంపల్లి గ్రామంలో గత కొన్ని సంవత్సరాల నుండి చిరు చీకట్లో మిగిలిన గ్రామ ప్రజలకు నూతన సర్పంచ్ వ్యాసన వేణి శ్రీలేఖ సతీష్ రావు పాలకవర్గ సభ్యులు ఈరోజు గ్రామంలో సీట్ లైట్ లు ఏర్పాటుచేసి గ్రామ ప్రజల చిరకాల వాంఛను తీర్చేశారు అనంతరం గ్రామంలో ప్రజలందరూ మాట్లాడుతూ ఎన్నో ఏళ్ల తరబడి చీకట్లో నివసించిన మాకు మా గ్రామాన్ని చిరువెలుగులతో అభివృద్ధి వైపు దూసుకుపోతున్న సర్పంచ్ పాలకవర్గ సభ్యులకు కృతజ్ఞతలు తెలుపుతున్నామని గ్రామస్తులు తెలిపారు గ్రామ ప్రజలు మాట్లాడుతూ మున్ముందు గ్రామాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపే విధంగా సర్పంచ్ పాలకవర్గ సభ్యులు అందరూ కృషి చేయాలని వారు తెలి పారు ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# మోడీ సర్కార్ ఉపాధి హామీ పథకానికి మహాత్మా గాంధీ పేరు ఉంచాలి

## రైతు సంఘం జిల్లా కార్యదర్శి చింతల రజనీకాంత్.



మహదేవపూర్: జనవరి 11 (జనంసాక్షి). ఉపాధి హామీ పథకాన్ని మహాత్మా గాంధీ పేరు యధావిధిగా ఉంచి ఆ చట్టాన్ని పటిష్టంగా అమలుచేయాలని ఆదివారము రోజున మహదేవపూర్ మండలంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి చింతల రజనీకాంత్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఆత్మకూరు శ్రీకాంత్ సిఐటియు జిల్లా నాయకులు రాజేందర్ లు జీబు జాతర కార్యక్రమం చేపట్టడం జరిగిందని అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. మోడీ కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడులను విద్యుత్ చట్టం 2025 ఉపసంహరించుకోవాలని ఈనెల 8 నుండి 11 వరకు భూపాల్ పల్లి జిల్లాలోని 10 మండలాలకు చెందిన 343 గ్రామాల్లో జీబ్ జాతర చేయడం జరుగుతుందని మోడీప్రభుత్వం పార్లమెంటులో తెచ్చిన చట్టాలను రద్దు చేయాలని కార్మికులు రైతులు వ్యవసాయ కూలీల సకల జనులను సైదులు చేయడం కోసం ఈ యాత్ర జరుగుతుందని మోడీ సర్కారు 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోట్లుగా చేసి కార్మిక వర్గానికి వ్యతిరేకంగా యజమానులకు అనుకూలంగా ఈ చట్టం తెచ్చి అమలు పరచడం అన్యాయం దీని ఫలితంగా ఇలాంటి ఫైర్ సిస్టం ఫిక్స్ టర్మ్ హెల్ప్ లైన్ మెంట్ కార్మికుల కనీస వేతనాలు పడిపోవడం 12 గంటల పని విధానం అమలు చేయడం కార్మిక వర్గానికి తీవ్రమైన అన్యాయం జరుగుతుందని ఈ నాలుగు లేబర్ కార్డులను తక్షణమే రద్దు చేయాలని అదేవిధంగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కేంద్ర ప్రధానమంత్రి మోడీ బీబీ రాంజీ చట్టం తెచ్చారు. యధావిధిగా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని డిమాండ్ చేస్తున్నాం. ఉపాధి హామీ కూలీలకు సంవత్సరములో 200 రోజుల పని దినాలు కల్పించి రోజు కూలి 600 రూపాయలు ఇవ్వాలని కేంద్ర సర్కారులను కోరడం జరిగింది. అలాగే నూతన ఎన్నికైన సర్పంచులు జాతీయ గ్రామీణ ఉపాధి పథకాన్ని యధావిధిగా కొనసాగించేఅందుకు గ్రామసభల్లో తీర్మానం చేయాలని సర్పంచులను కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎడపల్లి గ్రామ శాఖ కమిటీ సభ్యులు హరీష్ రాజు పాల్గొన్నారు.

# శ్రమజీవుల ఆర్తనాదాలు ఆగేంతవరకు సీపీఐ పోరాటాలు ఆగవు

## ఎర్ర జెండాలు ఏకం కావాలి



**రామకృష్ణాపూర్, జనవరి 11(జనంసాక్షి):**లాఠీ ఛార్జీలు, తుపాకీ కాల్పుల్లో శ్రమజీవుల రక్తంతో తడిచి పుట్టిందే కమ్యూనిజమని, కార్మిక?కర్షకుల హక్కుల పరిరక్షణ కోసమే ఎర్రజెండా ఆవిర్భవించిందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకట్ రెడ్డి స్పష్టం చేశారు.మంచిర్యాల జిల్లా సమితి ఆధ్వర్యంలో జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ చేపట్టిన ప్రచార జాత ముగింపు సమావేశం రామకృష్ణాపూర్‌లో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మిగతా జెండాలు ఎవరో ఒకరు ఏర్పాటు చేస్తే పుట్టినవని, ఎర్రజెండా మాత్రం ప్రజల రక్తం నుంచి పుట్టిందన్నారు.

శ్రమకు తగిన ఫలితం దక్కాలనే ఆశయంతో, కర్షకుడిని రాజుగా మార్చాలనే సంకల్పంతో, బలహీన వర్గాలను అందలం ఎక్కించి వెట్టిచాకిరీ, బానిస బతుకులకు చరమగీతం పాడాలనే సిద్ధాంతాలతో కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించిందని వివరించారు. ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా భారత ప్రజలకు అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ద్వారా ఓటు హక్కు లభించిందని గుర్తుచేశారు.ప్రజా హక్కులను కాలరాసే కుట్రలుపజాస్వామ్య దేశంలో బూర్జువా పార్టీలు ప్రజల హక్కులను కాలరాసేందుకు కుట్రలు పన్నుతున్నాయని చాడ వెంకట్ రెడ్డి విమర్శించారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఉపాధి హామీ పథకానికి పేరు మార్చి, అందులోని హక్కులను ప్రజలకు దూరం చేస్తోందని ఆరోపించారు. మత రాజకీయాలతో అధికారంలోకి వచ్చిన బీజేపీ తన విధానాలు మార్చుకోవాలని హితవు పలికారు.

అనంతరం సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కలవేన శంకర్ మాట్లాడుతూ, రామడుగు లక్ష్మణ్ నాయకత్వంలో నిర్వహించిన ప్రచార జాత ముగింపు కార్యక్రమానికి బ్రహ్మరథం పట్టిన ప్రజలకు, స్వాగతం పలికిన రామకృష్ణాపూర్ పట్టణవాసులకు విప్లవాభినందనలు తెలిపారు.ఈ నెల 18న ఖమ్మం జిల్లాలో సిపిఐ నిర్వహించనున్న దశాబ్ది ఉత్సవాల ముగింపు సభకు ఈ ప్రాంత ప్రజలు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా, మండల, పట్టణ నాయకులు, వివిధ ప్రజాసంఘాల ప్రతినిధులు, ఏఐటీయూసీ నాయకులు, సింగరేణి కార్మికులు, మహిళలు, కళాకారులు, పార్టీ అభిమానులు పాల్గొని సభను విజయవంతం చేశారు.

## ఘనంగా ఒడ్డె ఓబన్న జయంతి వేడుకలు

**స్టేషన్ ఘన్పూర్, జనవరి11 ( జనం సాక్షి ) :**జనగామ జిల్లా కేంద్రంలోని జిల్లా కలెక్టర్ కార్యాల యంలో గల ఐడిఓసి భవనంలో ఒడ్డె ఓబన్న జయంతి వేడుకలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున అధికారికంగా ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి ఎన్ఎల్ నరసింహారావు అద్వ ర్యంలో ఒడ్డె ఓబన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలోముదిరాజ్ సంఘం రాష్ట్ర నాయకుడు, జనగామ జనరల్ ఆస్పత్రి ప్రొఫెసర్, మాజీ సైనికుడు డాక్టర్ కల్నల్ బిక్షపతి, ముదిరాజ్ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కట్ల సదానందం ముదిరాజ్, పండుగ హరీష్, వడ్డెర సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్శివరాత్రి దుర్గయ్య, వడ్డెర కుల సభ్యులు అల్లేపు రాములు, శివరాత్రికుమార్,శివరాత్రి రాజు, రవీం దర్, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# 90 క్వింటాల బియ్యం పట్టుకున్న సివిల్ సప్లై అధికారులు



**టేకుమట్ల జనవరి 11 జనంసాక్షి** టేకుమట్ల మండలం లోని బోర్న పల్లి నుండి కాల్వ శ్రీరాంపూర్ వెళ్ళు మార్గంలో మానేరు వాగు వద్ద మూడు వాహనాల్లో అక్రమంగా తరలిస్తున్న 90 క్వింటాళ్ల పిడిఎస్ రైస్ ను స్వాధీనం చేసుకు న్నా సివిల్ సప్లై డిపార్ట్మెంట్ వారు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారువివరాల్లోకి వెళితే గోరికొత్త పల్లి మండలం విజ్జ య పల్లికి చెందిన బొమ్మల శ్రీధర్ వయసు 28 సంవత్సరాలు జక్కుల శ్రీకాంత్ 28 సంవత్సరాలు రేగొండ మండలం కొడవటంచ గ్రామానికి చెందిన కట్ల శ్రీనివాస్ వయసు 28 సంవత్సరాలు అనువారు రేగొండ గోరి కొత్తపల్లి మండలాలలో ప్రభుత్వం పేదలకు పంపిణీ చేసే పిడిఎస్ రై స్ ను తక్కువ ధరకు కొని సిరువంచలోని వ్యక్తులకు ఎక్కువ ధరకు అమ్ముకొని అక్రమ మార్గంలో లాభాలు ఆశిస్తున్నారు రేగొండ నుండి భూపాలపల్లి మీదుగా ప్రధాన రహదారిలో వెళితే తనిఖీలు నిర్వహిస్తూ కేసులు నమోదు చేస్తున్నారని ఈ విధంగా చిన్న చిన్న గ్రామాల మీదుగా కాల్వ శ్రీరాంపూర్ మంథని చెన్నూరు మీదుగా వాహనాలను తీసుకెళ్తున్న క్రమంలో సివిల్ సప్లైస్ డిపార్ట్మెంట్ వారికి పట్టుబడిన పై మూడు వాహనాలు ముగ్గురు వ్యక్తులు రైస్ స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు పోలీసు అధికారులు తెలిపారు

# మానవాళి దోపిడి విముక్తికి మార్క్సిజమే శరణ్యం..

- మోసపూరిత హామీల పట్ల ప్రజలను అప్రమత్తం చేయాలి..
- ఎంసిపిఐ ఆయూరి డివిజన్ సదస్సులో జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్...




నర్సంపేట జనవరి 11 (జనం సాక్షి): మానవాళి దోపిడి విముక్తికి మార్క్సిజమే శరణ్యం అని ఎం సిపిఐ ఆయురి వరంగల్ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు . ఆదివారం మార్క్సిజం అధ్యయనం – ఆచరణ ఓంకార్ గారి పాత్ర అనే అంశంపై డివిజన్ సదస్సును నర్సంపేట పట్టణంలోని ఓంకార్ భవన్ ఎం సిపిఐ ఆయురి కార్యాలయంలో ఎండి రాజా సాహెబ్ అధ్యక్షతన నిర్వహించారు .ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన పెద్దారపు రమేష్ మాట్లాడుతూ సమాజంలో రోజురోజుకు దోపిడి విస్తృతమవుతూ ప్రజల మధ్య అంతరాల పెరుగుతున్నాయని లాభాల పేరుతో పెట్టుబడిదారులు శ్రమజీవుల కష్టాన్ని దోచుకుంటూ పాలకుల సహకారంతో సంపదను సైతం కాజేస్తున్నారని ఈ క్రమంలో ప్రజలకు కనీస అవసరాలు అందని ద్రాక్షగా మారుతున్నాయని పెట్టుబడిదారులు కార్పొరేట్ శక్తుల ఆస్తులు అనేక రెట్లు పెరిగిపోతుండగా పేద మధ్యతరగతి ప్రజల జీవన ప్రమాణాలు భారీగా పడిపోతున్నాయని ఆకలి దారిద్రం నిరుద్యోగం ఆత్మహత్యలు నేరాలు విపరీతంగా పెరుగుతున్నాయని ఇలాంటి పరిస్థితులలో పోరాటాలే ఏకైక మార్గమని శాస్త్రీయ అవగాహనతో ఉద్యమాలను ఉధృతం చేసి ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని పిలుపునిచ్చారు . అందులో భాగంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీల అమలుకై మోసపూరిత వాగ్దానాల పట్ల ప్రజలను అప్రమత్తం చేయాల్సిన గురుతరమైన బాధ్యత ఎర్రజెండా కార్యకర్తలపై ఉందని సామాజిక రాజకీయ ఆర్థిక అంతరాలను రూపుమాపేందుకు శక్తివంచన లేకుండా కృషి చేయాలని కోరారు .డివిజన్ లో పేరుకుపోయిన ప్రజా సమస్యలపై ప్రజా సమస్యలపై ఎక్కడికక్కడ పోరాటాలను చేపట్టాలని పిలుపునిచ్చారు. పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు కుసుంబ బాపూరావు ,వంగల రాగసుధ ,నాగెల్లి కొమురయ్య ,డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి , సింగతి మల్లికార్జున్ ,కలకోట్ల యాదగిరి ,ఎండి మాషూక్ , దామ సాంబయ్య గాజుల వెంకటయ్య ,అనుమాల రమేష్ , మాజీ సర్పంచులు కర్నే సాంబయ్య , గీస పాక కొమురయ్య ,బుడిమే సురేందర్ , మోటం సురేష్ , బుడిమే కుమార్ , గటికే కోటేశ్వర్ , ఎండి అలీ సాబ్ ,సిరిబొమ్మల భాస్కర్ , బండారి మల్లేష్ ,పవన్ కళ్యాణ్ , భాస్కర్ , లాసాని బాబురావు ,గుర్రం రవి , కేశెట్టి శ్రీను , ప్రమీల , నీల ,చెక్క వెంకటయ్య పాల్గొన్నారు.



## నూతన సర్పంచ్‌కు ఘనంగా సన్మానం

స్టేషన్ ఘన్ పూర్, జనవరి 11 ( జనం సాక్షి ) : స్టేషన్ఘన్పూర్ మండలంలోని కొత్తపల్లిగ్రామ బిఆర్ ఎస్ మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు పులిగిల్ల కొము రయ్య కూతురు పేర్ల లలిత రమేష్ దంపతులు సంగెంమండలంలో బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థిగా గెలుపొందడం జరిగింది. విషయం తెలుసుకున్న మండలంలోని కొత్తపెల్లి గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ మహేందర్ సామాజిక వేత్త మారబో యిన దశరథ సంగెం మండలంలో నూతన సర్పంచ్ పేర్ల లలిత రమేష్ దంపతులను శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ ముక్కెర మహేందర్, సామాజిక వేత్త మారబోయిన దశరథ, పులిగిల్ల రవీందర్, రవి, యకరాజు, సంతోష్,యాకయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఉప సర్పంచ్ బాషబోయిన పైడికి పరామర్శ



ఆత్మకూరు, జనవరి 11 (జనం సాక్షి): కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధ పడుతూ హన్మకొండలో ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆత్మకూరు గ్రామ ఉప సర్పంచ్ బాషబోయిన పైడి ని పరామర్శించిన పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి .ఈ సందర్భంగా ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.అనంతరం వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని మాజీ ఎమ్మెల్యే కోరారు.మాజీ ఎమ్మెల్యే వెంట పరామర్శించిన వారిలో బిఆర్ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.

## అర్చరీలో మూడో ర్యాంకు సాధించిన కోట హర్షిత

**అభినందించిన ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్ బాబు**



ఏటూరు నాగారం, జనవరి 11(జనం సాక్షి) : ఏటూరునాగారం మండలం చల్పాక గ్రామానికి చెందిన కోట శ్రీను ఆదిలక్ష్మి, కూతురు కోట హర్షిత, ఆర్చరీ లో మూడవ స్థానాన్ని సాధించింది కోట హర్షిత, ను ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు శాలువా కప్పి అభినందించారు. కాకులమర్రి లక్ష్మణ్ బాబు మాట్లాడుతూ ఆర్చరీ క్రీడల్లో అద్భుత ప్రతిభ కనబరిచి విజయం సాధించిన క్రీడాకారులకు హృదయపూర్వక అభినందనలు. క్రమశిక్షణ, కృషి, పట్టుదలతో సాధించిన ఈ విజయం మరిన్ని ఉన్నత శిఖరాలకు తీసుకెళ్లాలని ఆకాంక్షిస్తున్నాను. లక్ష్యాన్ని ఖచ్చితంగా గురి పెట్టినట్లే జీవితంలోనూ విజయం సాధించిన ఆర్చరీ క్రీడాకారులు యువతకు ఆదర్శం. మీ విజయం మరెన్నో విజయాలకు బాటలు వేయాలి. ఆర్చరీ గేమ్‌లో విజయం సాధించిన చల్పక గ్రామానికి చెందిన గిరిజన ముద్దుబిడ్డ కోట హర్షితను అభినందించి మరింత ప్రోత్సాహంతో ముందుకు సాగాలని ఆటలలో కనబరిచిన హర్షితాకు ఎలాంటి సహాయాన్ని అందించడానికి ముందుంటానని కాకుల మర్రి లక్ష్మణ్ బాబు తెలిపారు ఈ కార్యక్రమంలో ఏటూరు నాగారం బిఆర్ఎస్ పార్టీమండల పార్టీ అధ్యక్షుడు గడదాసు సునీల్ కుమార్, జిల్లా నాయకులు తాటి కృష్ణయ్య, ఎండి వలీ బాబా, చిట్టిమల్ల సమ్మయ్య, యలవర్తి శ్రీనివాసరావు, కోట నరసింహులు, ఉపసర్పంచ్ పర్వతాల ఎల్లయ్య, పూజారి శ్రీనివాస్, కిరణ్, తదితర బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు .

## ఓసి జేసి సింహ గర్జనకు భారీగా తరలిన ఓసీలు..

వరంగల్ ప్రతినిధి, జనవరి 11 (జనం సాక్షి): హనుమకొండ ఆర్ట్ అండ్ సైన్స్ కాలేజ్ గ్రౌండ్లో జరిగిన ఓసిల సింహ గర్జనకు దుగ్గొండి మండలం నుండి భారీగా ఓసీలు తరలి నట్లు మండలంలోని వివిధ గ్రామాల నుండి దాదాపు 40 బస్సులలో 500 మంది ఓసీలు తరలి వెళ్ళినట్లు బాధ్యులు చల్ల నరసింహారెడ్డి తెలిపారు. మండలంలోని చాపలబండ,నాచినపల్లి, తిమ్మంపేట మహ్మదాపురం లక్ష్మి పురం, చంద్రయ్య పల్లె, దుగ్గొండి,రేకంపల్లి గ్రామాలతో పాటు మిగిలిన గ్రామాల్లో ఉన్న ఓసీలు సింహ గర్జనకు హాజరయ్యారు. చాపల బండ గ్రామం నుండి అధ్యక్షులు ఆరే వీరారెడ్డి అధ్యక్షతన 50 మంది రెడ్డి సభ్యులుపాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు, పాలకవర్గ సభ్యులు సభ్యులు పాల్గొన్నారు.



## మున్నూరు కాపు బుధరావుపేట సంఘ అధ్యక్షులుగా శేరి మధు ఎన్నిక



ఖానాపురం, జనవరి 11 (జనం సాక్షి): ఖానాపురం మండలంలోని బుధరావుపేట మున్నూరు కాపు సంఘం అధ్యక్షులుగా శేరి మధు ఆదివారం ఎన్నికయ్యారు. మున్నూరు కాపు సంఘం బుధరావుపేట సర్వసభ్య సమావేశం లో సంఘం నూతన అధ్యక్ష, కార్యవర్గం కమిటీ ఎన్నిక జరిగింది. నూతన అధ్యక్షులు గా శేరి మధు, ఉపాధ్యక్షులు గా పసునూరి రమేష్, చెంచల. కృష్ణ, ప్రధాన కార్యదర్శి గా మహాలక్ష్మివెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శి గా రాగం తిరుపతి, వాసంశెట్టి వెంకటనారాయణ, కోశాధికారి గా పసునూరి సురేష్, కార్యవర్గ సభ్యులు గా శేరి రమేష్, సుంకరినేని నాగేశ్వరావు, పసునూరి వెంకటేశ్వర్లు, పిల్లల రమేష్, పసునూరి రాములు, శేరి సంజీవ, తెడ్డు సంపత్, తూటి మధు, శేరి శ్రీనివాస్, తుమ్మెటి యాదగిరి లను ఎన్నిక అయ్యారు. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథులుగా జిల్లా సంఘం అధ్యక్షులు ధమారాశెట్టి ఉత్తరయ్య, డివిజన్ నాయకులు నాగిశెట్టి ప్రసాద్, మహాలక్ష్మి వెంకటనర్సయ్య, లింగిడి వెంకటేశ్వర్లు, ఖానాపూర్ సంఘం అధ్యక్షులు ఉప్పు రాజు, లాదినేని ఎల్లయ్య, జల్లి మధు సంఘం అందరు పాల్గొన్నారు..

## వల్మిడిలో వ్యక్తి ఆత్మహత్య



పాలకుర్తి, జనవరి 11(జనంసాక్షి) వివిధ బ్యాంకుల్లో తెచ్చిన రుణంతో ఇంటి నిర్మాణం. కారు కొనుగోలు చేసి ఈఎంఐ కట్టలేక ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మండలంలోని వల్మిడిలో ఆదివారం జరిగింది. ఎస్సై దూలం పవనకుమార్ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. వల్మిడి గ్రామానికి చెందిన చేత సోమనర్సయ్య (45) అనే వ్యక్తి గత రెండేళ్ల క్రితం బ్యాంకుల్లో రుణాలు తీసుకొని కొత్త ఇల్లు నిర్మాణంతో పాటు ఒక కారును కొనుగోలు చేశాడు. కొన్ని నెలలు సక్రమంగా ఈఎంఐ చెల్లించాడు. పని చేయలేక ఇంటి వద్దనే ఉంటూ తాగుడుకు బానిసయ్యాడు. ఈ క్రమంలో ఈఎంఐ చెల్లించక పోవడంతో మనోవేదనకు గురైన సోమనర్సయ్య ఇంటిలో ఎవరు లేని సమయంలో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడు భార్య శోభారాణి పిర్యాదు మేరకు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృత దేహాన్ని జనగాం ఏరియా ఆస్పత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించినట్లు తెలిపారు. మృతుడికి ఇద్దరు కుమారులు ఉన్నారు.

## అభివృద్ధి దిశగా అడుగులేస్తున్న నూతన సర్పంచ్ పాలకవర్గం



టేకుమట్ల జనవరి 11 (జనంసాక్షి) : టేకుమట్ల మండలంలోని పెద్దంపల్లి గ్రామంలో గత కొన్ని సంవత్సరాల నుండి చిరు చీకట్లో మిగిలిన గ్రామ ప్రజలకు నూతన సర్పంచ్ వ్యాసన వేణి శ్రీలేఖ సతీష్ రావు పాలకవర్గ సభ్యులు ఈరోజు గ్రామంలో సీట్ లైట్ లు ఏర్పాటుచేసి గ్రామ ప్రజల చిరకాల వాంఛను తీర్చేశారు అనంతరం గ్రామంలో ప్రజలందరూ మాట్లాడుతూ ఎన్నో ఏళ్ల తరబడి చీకట్లో నివసించిన మాకు మా గ్రామాన్ని చిరువెలుగులతో అభివృద్ధి వైపు దూసుకుపోతున్న సర్పంచ్ పాలకవర్గ సభ్యులకు కృతజ్ఞతలు తెలుపుతున్నామని గ్రామస్తులు తెలిపారు గ్రామ ప్రజలు మాట్లాడుతూ ముందు గ్రామాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపే విధంగా సర్పంచ్ పాలకవర్గ సభ్యులు అందరూ కృషి చేయాలని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## ప్రయోగ సామాగ్రికి సీల్డ్ టెండర్ల ఆహ్వానం: డీఐఈఓ..

**డీఐఈఓ కార్యాలయంలో 16 లోగా సమర్పించాలి..**

వరంగల్ ప్రతినిధి, జనవరి 11 (జనంసాక్షి): వరంగల్ జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం ఫిబ్రవరి 2 వ తేదీ నుండి నిర్వహించబోయే ప్రయోగ పరీక్షల నిమిత్తం జిల్లాలోని 11 ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ప్రయోగ సామాగ్రి పంపిణీకి సీల్డ్ టెండర్లు/ కొటేషన్లను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా మాధ్యమిక విద్యాధికారి డా. శ్రీధర్ సుమన్ ప్రకటనలో తెలిపారు.

జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ఏర్పడిన జిల్లా ల్యాబ్ సామాగ్రి సమీకరణ కమిటీ ( డిస్ట్రిక్ట్ ల్యాబ్ ప్రొక్యూర్ మెంట్ కమిటీ ) ఆధ్వర్యంలో అర్హులైన ప్రయోగ సామాగ్రి పంపిణీదారుల నుండి సీల్డ్ టెండర్/కొటేషన్ల దరఖాస్తులు ఆహ్వానించనైనది. నిర్ధారిత షెడ్యూల్ ప్రకారం ఇటెండర్/సీల్డ్ కొటేషన్ దరఖాస్తుల అమ్మకం 12. నుండి 16 వరకు (ఉదయం 10:30 నుండి మధ్యాహ్నం 3 గం ల వరకు), సీల్డ్ కొటేషన్ల తెరిచే : 17 నాడు. 4 గం.లకు ల్యాబ్ మెటీరియల్ బిడ్డర్ల చివరి ఎంపిక తేదీ 17 గా నిర్ణయించారు. సంబంధిత పంపిణీదారులు ప్రభుత్వ నిబంధనల మేరకు సంస్థ రిజిస్ట్రేషన్, జీఎస్టీ, ఆదాయం, వార్షిక టర్నోవర్ తదితర ధృవీకరణ పత్రాలు సమర్పించాలి. దరఖాస్తు ప్రక్రియ, తదితర వివరాల కొరకు ఇంటర్ విద్య కార్యాలయంలో సంప్రదించాలని డి ఐ ఈవో తెలిపారు.